క్లుప్తంగా

విద్యుత్ సేవలకు అంతరాయం నేడు

రణస్థలం: పాతర్లపల్లి సబ్‌స్టేషన్ కోటపాలెం ఫీడర్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

లావేరు: లావేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

సేవలే గుర్తింపునిస్తాయి

ఎచ్చెర్ల క్యాంపస్: విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. లైబ్రరీ అసిస్టెంట్ కల్లేపల్లి రామ్మోహనరావు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం వర్సిటీ సెమినార్ హాలులో సన్మాన వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ సీహెచ్ఏ రాజేంద్రప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఏకపాత్రాభినయం


ఏకపాత్రాభినయ ప్రదర్శన చేస్తున్న రాము

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని సంజీవనీ సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న సీతారాముల కల్యాణోత్సవాల సందర్భంగా శుక్రవారం ప్రదర్శించిన ఏకాపాత్రాభినయం ఆకట్టుకుంది. అనకాపల్లికి చెందిన కళాకారుడు రాము ఆంజనేయస్వామి పాత్రలో చక్కగా అభినయించారు. అనంతరం పలాస శ్రీను ఆధ్వర్యంలో ఆర్కెస్ట్రా అలరించింది.

విజిలెన్స్ అధికారుల పరిశీలన

శ్రీకాకుళం క్రైమ్ : పట్టణంలోని పలు అనాథ, వృద్ధ, మహిళా సంరక్షక కేంద్రాల పనితీరును విజిలెన్సు అధికారులు శుక్రవారం పరిశీలించారు. రాష్ట్రవ్యాప్త తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ఏ.సురేష్‌బాబు ఆధ్వర్యంలో విజిలెన్సు సిబ్బంది కేంద్రాల్లో అమలు చేస్తున్న మెనూ, వసతుల వివరాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీఎస్పీ కిరణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సింహాచలం, ఏఈ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

జి.సిగడాం: పల్లెల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం చెట్టుపొదిలాం, సంతవురిటి, ఆనందపురం గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి బోర్లు పనిచేయడం లేదని ఫిర్యాదు వచ్చిన 24 గంటల్లో పరిష్కరించి నీరు అందిస్తామన్నారు. ప్రతిపల్లెకు జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో అంటురోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు బుడారి లక్ష్మణరావు, భూపతి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం


మాట్లాడుతున్న గోపాల్

శ్రీకాకుళం న్యూకాలనీ: జీవితం ఎంతో విలువైందని.. డ్రగ్స్, మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలను ఛిన్నాభిన్నం చేసుకోవద్దని సూపరింటెండెంట్ ఆఫ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కె.వి.గోపాల్ యువతకు పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. జిల్లా దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ(ఆర్ట్స్) కళాశాల సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో శుక్రవారం డ్రగ్స్ మత్తుపదార్థాల వల్ల కలిగే అనార్థాలు, నష్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగులు, సంక్షేమ వయోవృద్ధుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్, సైకాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవ, ప్రిన్సిపాల్ ఎం.వి.సత్యనారాయణ, పీడీ డాక్టర్ ఏ.మోహన్‌రాజ్, నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ కె.వెంకట్ ఉజ్వల్, సెట్‌శ్రీ సీఈవో బి.వి.ప్రసాదరావు, టూ టౌన్ ఎస్సై లక్ష్మీ, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ పోలినాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

ఎచ్చెర్ల: ధర్మవరం పంచాయతీ రామజోగిపేటలో శుక్రవారం శ్రీరామనవమి వసంత నవరాత్రి మహోత్సవాల సందర్భంగా సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. పురోహితులు తరిగొప్పల ఏడుకొండల శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు.

మహిళాభ్యున్నతే లక్ష్యం

- ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా అమలు
- మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీలో మంత్రి ధర్మాన


మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్:

మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం రూరల్ మండలం సింగుపురంలో ఆరు పంచాయతీలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిపి వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా ద్వారా మండలంలో 6 పంచాయతీల పరిధిలోని 487 సంఘాల్లో 5240 మంది సభ్యులకు రూ.5,18,88,870 వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అటువంటి వారికి మీరే బుద్ధి చెప్పాలన్నారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుతున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదని, దేశమంతటా ఉందన్నారు. పాదయాత్ర హామీ మేరకు మూడు విడతలు మాఫీ చేశారని గుర్తు చేశారు. కేంద్రమాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ తండ్రివలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన రాష్ట్రంలో అద్భుతంగా సాగుతోందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం 90 శాతం పథకాలను అమలు చేశారన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మవద్దని హితవుపలికారు. మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు త్రిపురాన వెంకటరత్నం మాట్లాడుతూ ఇంటి ఇల్లాలను ఆర్థికంగా బలపరిచేలా పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, జెండా చూడకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. పథకాలు తీసుకున్న వారిలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు కూడా ఎక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ ఎచ్చెర్ల సూర్యనారాయణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, జెడ్పీటీసీ రుప్ప దివ్య, ఎంపీపీ అంబటి నిర్మలా, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, చల్లా రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణ, తహసీల్దార్ వెంకటరావు, ఎంపీడీఓ రఘు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మూల కృష్ణవేణి, ఏపీఎం సుజాత, పార్టీ నాయకులు బగ్గు అప్పారావు, గుండ మోహన్, నక్క శంకర్, పొన్నాన కూర్మారావు, బొబ్బాది చంద్రమౌళి, గుండ ఆదిత్యనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



శ్రీకాకుళం పీఎన్ కాలనీ:స్వచ్ఛ ఉత్సవ్ ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు


జి.సిగడాం: మహిళలకు సున్నా వడ్డీ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

మహిళా సంక్షేమమే ధ్యేయం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- మహిళా సంఘాలకు ఆసరా చెక్కుల పంపిణీ

జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జి.సిగడాం మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళా సంఘాల సభ్యులకు వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా ఆర్థిక ప్రగతి సాధించేలా ప్రభుత్వం పక్కాగా ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. బాలికా విద్యను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ రాష్ట్ర ఫోక్ క్రియేటివిటీ అకాడమీ డైరెక్టర్ మామిడి జయకుమారి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు వాన ప్రమీల, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, వైఎస్సార్ సీపీ నాయకులు బూరాడ వెంకటరమణ, వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, తోలేటి వెంకటరావు, పీఏసీఎస్ చైర్మన్లు ఏర్నేన ప్రకాశరావు, నాయకులు బూరాడ వెంకటరమణ, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, సర్పంచులు ముద్దాడ ఈశ్వరమ్మ, చందక సతీష్, బుడారి లక్ష్మణరావు, సాకేటి నాగరాజు, భూపతి సురేష్‌కుమార్, వడిశ మహేశ్వరరావు, బత్తుల వెంకటకృష్ణారావు, వాన వెంకటరమణ, నల్లి తవిటినాయుడు, కీర్తి తవుడమ్మ, బూటు దమయంతి, మక్క శ్రీలత, పెద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


జి.సిగడాం: సభకు హాజరైన మహిళా సంఘాల సభ్యులు

చిన్నారుల భవిష్యత్‌కు బాటలు వేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బాలల రక్షణాధికారి రమణ

రణస్థలం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలను కాపాడేందుకు అన్ని విధాలా ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని జిల్లా బాలల రక్షణాధికారి కె.వి.రమణ తెలిపారు. రణస్థలం ఐసీడీఎస్ కార్యాలయంలో లావేరు, రణస్థలం మహిళా పోలీసులతో భేటీ బచావ్.. బేటీ పడావ్, మిషన్ వాత్సల్య పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల చదువుతో వారి కుటుంబంతో పాటు దేశ భవిష్యత్ ఉజ్వలంగా ఎదుగుతుందని చెప్పారు. మిషన్ వాత్సల్య పథకం వల్ల 18 ఏళ్ల లోపు నిరుపేద, నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారులకు నెలనెలా రూ. 4 వేలు చొప్పున సహాయం అందుతుందనే విషయాన్ని గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. ఈ నెల 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. సమావేశంలో పీఓఐసీ ఎం.మల్లేశ్వరరావు, ఐసీడీఎస్ పీవో ఝాన్సీ, సోషల్ వర్కర్స్ ఏ.గీత తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ

రణస్థలం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న నిర్వహించనున్న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం రణస్థలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఐ.నారాయణరావు, జె.గంగరాజు, పి.సత్యనారాయణ, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో పూర్తిస్థాయిలో సాగునీరు

జి.సిగడాం: రానున్న ఖరీఫ్ సీజన్‌లో చెరువులకు నీరు మళ్లించి పూర్తి స్థాయిలో సాగునీరు అందిస్తామని జిల్లా నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ పొన్నాడ సుధాకరరావు అన్నారు. శుక్రవారం నాగులవలస, పాలఖండ్యాం, పెంట, దవళపేట, సంతవురిటి పరిధిలోని మడ్డువలస ప్రధాన కుడి కాలువ కింద ఉన్న సాగునీటి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల్లో పూడికలు ఉంటే ఉపాధి పనుల్లో భాగంగా తక్షణమే తొలగిస్తామన్నారు. కాగా, మడ్డువలస సాగునీరు ఇంతవరకు తమ గ్రామాలకు రాకపోవడానికి కారణం గత పాలకుల నిర్లక్ష్యమేనని వాండ్రంగి, ఆనందపురం, మధుపాం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వాండ్రంగిలో సుమారు 1200 ఎకరాలు బీడు భూములుగా మారాయని చెప్పారు. ఈ ప్రాంతాల్లో రెండు కల్వర్టులు నిర్మిస్తే పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు పేడాడ శ్రీరామమూర్తి, బొడ్డేపల్లి ఉదయ్‌కుమార్, చింతాడ వెంకటరమణ, నారాయణరావు, పేడాడ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విషప్రచారం తిప్పికొట్టాలి


ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విషప్రచారం తిప్పికొట్టాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. బడివానిపేటలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ఎల్లో మీడియా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వైఎస్సార్ సీపీ శ్రేణులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు సమష్టిగా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ మహిళా కార్పొరేషన్ చైర్మన్, ఎచ్చెర్ల జెడ్పీటీసీ బల్లాడ హేమమాలిని, హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, విద్యుత్‌శాఖ ఏఈ హరికృష్ణ, నాయకులు, ప్రజాప్రతినిధులు జరుగుళ్ల శంకరరావు, సనపల నారాయణరావు, మూగి శ్రీరాములు, బల్లాడ జనార్దనరెడ్డి, మాడుగుల మురళీధర్‌బాబా, బోర సాయిరాంరెడ్డి, పైడి భాస్కరరావు, కొమర సోమయ్య, దోనెల హరికృష్ణ, మైలపల్లి తాతారావు, పట్టాభి పాల్గొన్నారు.

పోలీసుల పనితీరు బాగుంది


జిల్లా పోలీసు కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీసు సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించారు. ఎస్పీ జీఆర్ రాధిక ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గార్డు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్లు, జిల్లా నేర రికార్డ్స్ బ్యూరో, కంట్రోల్ రూమ్ తదితర విభాగాల రికార్డులను పరిశీలించారు. అలాగే ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది విధులు, మోటారు వాహన విభాగంలో వాహనాల నిర్వహణ, అధికారులు, సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా పోలీసు శాఖ సాధించిన ప్రగతిని, పోలీసుల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను, మహిళల భద్రతకు తీసుకున్న చర్యలు, నేర నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి ఎస్పీ జీఆర్ రాధిక డీఐజీకి వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టీపీ విఠలేశ్వరరావు, డీఎస్పీలు ఎం.మహేంద్ర, సీఐలు రుద్రశేఖర్, వెంకటరావు, కార్యాలయ పరిపాలనాధికారి శివరామరాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సమరానికి జగనన్న సైన్యం సిద్ధం

- సచివాలయ కన్వీనర్లు సమావేశంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్


రణస్థలం: సచివాలయ కన్వీనర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: జగనన్న పాలనకు మద్దతుగా గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్ల రూపంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అతిపెద్ద సైన్యాన్ని ఎన్నికల సమరానికి సిద్ధం చేశారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రణస్థలం, లావేరు మండలాల గ్రామ సచివాలయ కన్వీనర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా విమర్శలను తిప్పికొట్టేందుకు గృహ సారథులు, కన్వీనర్లు ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, మేలు, అభివృద్ధి పనులు వివరించాలని సూచించారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశారని, ఇప్పుడు జగనన్న పాలనలో పార్టీలకతీతంగా లంచం లేకుండా అన్నీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. గృహసారథులకు జగనన్న సముచిత స్థానం అందిస్తారని తెలిపారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో రణస్థలం, లావేరు జెడ్పీటీసీలు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, నాయకులు పిన్నింటి సాయికుమార్, రొక్కం బాలకృష్ణ, లంకలపల్లి ప్రసాద్, దన్నాన రాజీనాయుడు, పైడి శ్రీనివాసరావు, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, పిల్లా ఆనందరావు పాత్రుడు, మీసాల శ్రీనివాసరావు, మైలపల్లి కామరాజు, లుకలాపు శ్రీనివాసరావు, మహంతి చినరామినాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, దేశెట్టి తిరుపతిరావు, గొర్లె తిరుపతినాయుడు, మహిళ అధ్యక్షురాలు గురాన మానస, మహంతి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం యూనిట్‌గా ఈనెల 7 నుంచి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం తోటపాలెం కూడలిలోని తన్మయి ఫంక్షన్ హాల్లో శుక్రవారం నాయకులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రచార సామగ్రి స్టిక్కర్లు, కరపత్రాలు ఇంటింటికీ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి, పార్టీ నాయకులు జరుగుళ్ల శంకరరావు, సనపల నారాయణరావు, బల్లాడ జనార్దనరెడ్డి, మాడుగుల మురళీధర్‌బాబా, బోర సాయిరాం రెడ్డి, మూగి శ్రీరాములు, అల్లు కన్నప్పడు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం


మాట్లాడుతున్న మెహర్‌వాణి

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఏహెచ్‌టీయూ చైల్డ్‌లైన్ అధికారి మెహర్ వాణి అన్నారు. శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) ఎస్ఎంపురం క్యాంపస్‌లో మానవ అక్రమ రవాణా నియంత్రణ శాఖ, చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలు, సామాజిక సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యవర్గ ఎంపిక


ఈఈను కలిసిన బ్రాంచ్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు

అరసవల్లి: వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘ శ్రీకాకుళం బ్రాంచ్ అధ్యక్షుడిగా పి.వెంకటరావు (ఏఎల్ఎం), బ్రాంచ్ సెక్రటరీగా పి.యర్రయ్య (ఎల్ఐ)లు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు వైశ్యరాజు శ్రీనివాసరాజు, ఆర్.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాంచ్ కార్యవర్గ సమావేశంలో అందరి ఆమోదంతో ఈ కొత్త కార్యవర్గాన్ని ప్రకటించారు. అనంతరం డివిజనల్ ఈఈ ఎస్.బయ్యన్నాయుడును కొత్త కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియామక పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారాలు



ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన టి.హేమకుమార్, ఉమామహేశ్, శ్రీకాంత్, యోగేశ్వర్‌లకు పురస్కారాలు అందజేస్తున్న డీఐజీ హరికృష్ణ

శ్రీకాకుళం క్రైమ్: 60 రోజుల పాటు శిక్షణ పొందిన 31 మంది స్వాట్ బృందానికి, ప్రత్యేక తర్ఫీదునిచ్చిన 12 మంది ఆక్టోపస్ కమాండో అధికారుల బృందానికి విశాఖపట్నం రేంజి డీఐజీ ఎస్.హరికృష్ణ చేతుల మీదుగా నగదు పురస్కారాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఘనంగా జరిగింది. శిక్షణ కాలంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన టి.హేమకుమార్‌కు ప్రథమ, ఆర్ఎస్ఐ సీహెచ్ ఉమామహేశ్వరావుకు ద్వితీయ, శ్రీకాంత్, యోగేశ్వర్‌లకు సంయుక్తంగా తృతీయ పురస్కారాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఎస్పీ జీఆర్ రాధికతో పాటు అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరావు, ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ కె.రామచంద్రమూర్తి, డీఎస్పీలు ఎం.మహేంద్ర, ప్రసాదరావు, డి.ప్రసాద్, శ్రీనివాసరావు, ఆర్ఐలు ఉమామహేశ్వరావు, ప్రదీప్, సీఐలు శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, పరిపాలనాధికారి ఎం.శివరామరాజు పాల్గొన్నారు.

ఇంటర్ స్పాట్‌కు ఏర్పాట్లు పూర్తి

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాలో నేటి నుంచి మొదలుకానున్న ఇంటర్మీడియెట్ స్పాట్ వాల్యుయేషన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా ఆర్ఐఓ, స్పాట్ క్యాంప్ ఆఫీసర్ ఎస్.తవిటినాయుడు తెలిపారు. మూల్యాంకన కేంద్రాన్ని ఇతర అధికారులతో కలిసి ఆయన సందర్శించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సూర్యారావు


బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

శ్రీకాకుళం పాతబస్టాండ్: బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా డాక్టర్ ఎన్ని సూర్యారావు గెలుపొందారు. శుక్రవారం శ్రీకాకుళం బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారులుగా జల్లేపల్లి తిరుపతిరావు, సహాయకులుగా అరకితోట కృష్ణరాజు, సంపత్‌కుమార్, భువనేశ్వరరావు, గేదెల వాసులు వ్యవహరించారు. సూర్యారావు 204 ఓట్లు సాధించి కర్రి శేష గిరిరావుపై 66 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సూర్యారావు బార్ అధ్యక్షునిగా ఎన్నిక కావటం ఇది రెండోసారి. ప్రధాన కార్యదర్శిగా పొన్నాడ రాము గెలుపొందారు. మిగిలిన కార్యవర్గం ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జి.చంద్రమోహన్, సహాయ కార్యదర్శిగా ఎం.చిన్నారావు, లైబ్రరీ సెక్రటరీగా ఎం.భవానీప్రసాద్, కోశాధికారిగా కె.లక్ష్మీనారాయణ, కో–సెక్రటరీగా జి.భాస్కరరావు, మహిళా ప్రతినిధిగా జి.హరిప్రియ ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆగూరి ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, న్యాయవాదులు వాన కృష్ణచంద్, మామిడి క్రాంతి, కూన అన్నంనాయుడు, బి.వి.రమణ, గేదెల వాసుదేవరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సూర్యారావు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.